## పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం జూన్ - 2021
## సాంఘిక శాస్త్రం పేపరు I & II
## మాదిరి ప్రశ్నాపత్రం - ①
## (తెలుగు మాధ్యమం)



సమయం: 3:00 గం॥ గరిష్ఠ మార్కులు: 100.

నిబంధనలు:- 1) సమాధానములు రాయడానికి 3:00 గంటలు, అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 ని॥ కేటాయించబడింది.

2) ప్రశ్నా పత్రంలో నాలుగు సెక్షన్స్ ఉన్నాయి.

3) సెక్షన్-IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

4) అన్ని ప్రశ్నలకు సమాధానములు ప్రత్యేక బుక్‌లెట్‌లో రాయాలి.

### సెక్షన్-I

సూచనలు:-

1) ఈ సెక్షన్లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానము రాస్తే మొదట రాసిన సమాధానం మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది.

2) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు 12×1=12

1. మొదటి జతలోని అంశముల మధ్య గల సంబంధమును అనుసరించి రెండవ జతలోని ఖాళీని పూరించండి.

ఉన్నత హిమాలయాలు : హిమాద్రి

బాహ్య హిమాలయాలు : ?

2. మానవాభివృద్ధి నివేదికను ప్రచురించే సంస్థ ఏది.

1) UNDP 2) WHO 3) ILO 4) UNESCO

3. ఈ క్రింది వాటిలో ఏది ప్రాథమిక రంగం కార్యకలాపం కాదు.

1) వ్యవసాయం 2) చేపల పెంపకం 3) ప్రైవేటు డాక్టరు 4) పశుపోషణ

4. ఈ క్రింద ఇవ్వబడిన నెలలను వాటి ఉష్ణోగ్రతల ఆధారంగా గరిష్టం నుండి కనిష్టం వరకు అమర్చండి.


డిసెంబరు, మే, మార్చి, ఫిబ్రవరి.

5. భారత దేశంలో మూడు మహా నగరాలు కలవు అవి.

1) ముంబయి 2) ఢిల్లీ 3) _____ ?

మూడవ మహానగరం పేరు రాయండి.


6. గ్రాఫు ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




→ గ్రామీణ భారతంలో కాలరీల వినియోగం

ప్రశ్న:- ఎంత శాతం మంది అవసరమైన కాలరీల కన్నా తక్కువ కాలరీలు తీసుకుంటున్నారు?

7. క్రింది భారతదేశ పటంలో చూపబడిన నది పేరేమి?



(2)

8 "సారే జహాఁ సే అచ్ఛా హిందూస్థాన్ హమారా" గేయ రచయిత ______

9 తప్పుగా ఇవ్వబడిన జతను గుర్తించండి.

1) కుమింటాంగ్ పార్టీ : సన్ యెట్ సేన్
2) చైనా కమ్యూనిస్టు పార్టీ : మావో జెడాంగ్
3) లాంగ్ మార్చ్ : మావో జెడాంగ్
4) ఆధునిక చైనా నిర్మాత : చియాంగ్ కై షేక్

10 భిన్నమైన దానిని గుర్తించండి

1) జవహర్‌లాల్ నెహ్రూ
2) ఇందిరా గాంధీ
3) మొరార్జీ దేశాయ్
4) లాల్ బహదూర్ శాస్త్రి

11 ఈ చిత్రంలో భారత రాజ్యాంగ రచయిత ఉన్నారు. అతని పేరు తెల్పండి.



12 క్రింద ఇవ్వబడిన గ్రాఫు ఆధారంగా క్రింది ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు

| | నేషనల్ ఫ్రంట్ 1989-1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996-1998 | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1998-2004 |
|---|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు | జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి) | జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి, | జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన |
| మద్దతునిచ్చిన పార్టీలు | సిపిఎం, సిపిఐ, బిజెపి | సిపిఎం | టిడిపి |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచు, అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నాం.

ప్రశ్న:- యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వాములైన రాజకీయ పార్టీలేవి?

## సెక్షను - II

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు 8×2=16

13 భారతదేశంలో ప్రవహించే సింధునది యొక్క ఉపనదులేవి?

14 నివాస ప్రాంతం అంటే ఏమిటి?

15 "రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడడం వల్ల భూసారం తగ్గిపోతుంది" దీనితో నీవు ఏకీభవిస్తావా? ఒక ఉదాహరణ రాయండి?

16 పటంలో చూపబడిన రెండు రాష్ట్రాలు ఏవి?

17 జనాభా నియంత్రణ గురించి రెండు నినాదాలు రాయండి?

18 మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన దీర్ఘకాలిక కారణాలేవి?

19 సమాచారం అంటే ఏమిటి?

20 ఈ క్రింది పేరా చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

బెంగాల్‌లో పెద్ద భూస్వాములనుంచి భూమిని సాగుకు తీసుకున్న చిన్న, పేద రైతులు ఆందోళన చేయసాగారు. ఆ సమయంలో కౌలుకింద తమకు సగం, లేదా అంతకంటే తక్కువ ఇస్తుండగా తమ వాటాని మూడింట రెండు వంతులకు పెంచాలని వాళ్లు కోరారు. దీనిని 'తెభాగ' ఉద్యమం అంటారు. దీనికి ఆ రాష్ట్ర కిసాన్ సభ నేతృత్వం వహించింది.

a) పై పేరాలో పేర్కొనబడిన ఉద్యమం పేరేమి?
b) ఈ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?

## SECTION: III

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి
2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు 8×4=32


21 భారతదేశ వ్యవసాయంపై హిమాలయాల ప్రభావం గురించి రాయండి?

22 భూగోళం వేడెక్కడంలో శీతోష్ణ స్థితిలో మార్పులు ఏ విధంగా కారణమవుతాయి? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి కొన్ని సూచనలు తెల్పండి?

23 పటం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

a) నైరుతి రుతుపవనాలు ఏ రాష్ట్రంలో ముందుగా ప్రవేశిస్తాయి?
b) నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ కు ఎప్పుడు చేరుకుంటాయి?

పటం: పక్క పేజీలో చూడండి




24 వ్యవస్థీకృత రంగంలో కార్మికులు అనుభవించే వివిధ సదుపాయాలను తెల్పండి?

25 ఐక్యరాజ్య సమితి లక్ష్యాలేమిటి?

26 క్రింద ఇవ్వబడిన రాజకీయ పార్టీలనుండి జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు వేర్వేరుగా పట్టిక తయారుచేయండి?

→ బి.జె.పి, తెలుగుదేశం, వై.ఎస్.ఆర్.సి.పి, సి.పి.ఐ, డి.ఎం.కె, డి.ఎం.కె. కాంగ్రెస్-ఐ, సి.పి.యం.

27 పిల్లల్ని పెంచే శ్రమ, బాధ్యలకే మహిళలు పరిమితం కావాలన్న దృక్పథంతో మీరు ఏకీభవిస్తారా?

28 యుద్ధాల నివారణ, శాంతిని పెంపొందించడంపై కొన్ని నినాదాలు రాయండి?

సెక్షను: IV

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

29 ఆడవాళ్ళు ఇంటి బయట పనిచెయ్యటానికి, లింగ వివక్షతకూ మధ్యగల సంబంధం ఏమిటి?

(లేదా)

"ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు"- ఈ వాక్యాన్ని వివరించండి?

30 'వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు'. దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి?

(లేదా)

ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజ వనరు. ఇప్పుడు నీటిని పొందటానికి దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతోంది. ఈ వాక్యాలను వివరించండి.

31 ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేశాయి? AS,

(లేదా)

ప్రపంచ యుద్ధాల ప్రభావాలు (పరిణామాలు) ఏమిటి?


32 కాల పట్టిక ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

| సంఘటన | సంవత్సరం |
| --- | --- |
| అత్యవసర పరిస్థితి ముగింపు, మొరార్జీ దేశాయి, చరణ్ సింగ్‌ల కింద జనతాపార్టీ ప్రభుత్వాల ఏర్పాటు | 1977 |
| ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు | 1980 |
| టిడిపి ఏర్పాటు | 1982 |
| ఆపరేషన్ 'బ్లూస్టార్', ఇందిరాగాంధీ హత్య | 1984 |
| పంజాబ్‌పై హెచ్ ఎస్ లాంగోవాల్‌తోనూ, అస్సాంపై ఎఎఎస్‌యుతోనూ రాజీవ్‌గాంధీ ఒప్పందాలు | 1985 |
| మిజో నేషనల్ ఫ్రంట్‌తో ఒప్పందం | 1986 |
| శ్రీలంకతో ఒప్పందం | 1987 |
| విపి సింగ్, చంద్రశేఖర్‌లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | 1989 |
| మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం | 1989 |
| రామజన్మభూమి రథయాత్ర | 1990 |
| రాజీవ్‌గాంధీ హత్య, పివి నరసింహారావు ప్రధానమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం | 1991 |
| ఆర్థిక సరళీకరణ విధానాలు | 1990 |
| బాబ్రి మస్జిద్ కూల్చివేత | 1992 |
| దేవెగౌడ, ఐకె గుజ్రాల్‌లు ప్రధానమంత్రులుగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం | 1996 |
| ఎబి వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం | 1998 |

a) మొట్ట మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ఎవరు?
b) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎవరు?
c) రాజీవ్ గాంధీ హత్య గావింపబడిన సంవత్సరం ఏది? ఎవరిచే హత్యచేయబడ్డాడు?
d) 1992 లో జరిగిన సంఘటన ఏమిటి?

(లేదా)

క్రింది రేఖాచిత్రం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి?




1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు, లండన్, 1978)

a) ఈ గ్రాఫు తెలుపుతున్న సైనిక ఖర్చు ఏ దేశాలకు సంబంధించినది.
b) క్రీ.శ 1880-1914 మధ్య సైనిక ఖర్చు ఎన్నిరెట్లు పెరిగింది?
c) త్రైపాక్షిక ఒడంబడికలోని దేశాలేవి?
d) 1914 లో ఎన్ని మిలియన్ పౌండ్లు ఖర్చు చేశారు?

33 ఈ క్రిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.
1) ప్రపంచంలోకెల్లా ఎత్తైన పర్వత శిఖరం.
2) భారతదేశ ప్రధాన భూభాగంలో దక్షిణ దిశన ఉన్న చిట్టచివరి ప్రాంతం
3) భారతదేశ రాజధాని నగరం
4) పగులు లోయగుండా ప్రవహించే నది.

(లేదా)

1) భారతదేశపు గొప్ప ఎడారి.
2) తూర్పు కనుమలు
3) ఛోటానాగపూర్ పీఠభూమి.
4) త్రిభుజాకారపు పీఠభూమి.

33 ఈ క్రింది అంశాలను ప్రపంచ పటంలో గుర్తించండి
1) మిత్రరాజ్యాల కూటమికి నాయకత్వం వహించిన దేశం.
2) హిరోషిమా, నాగసాకి లపై అణుబాంబులు వేసిన దేశం
3) పోలెండ్.
4) జర్మనీ.

(లేదా)

1) ఫాసిజం వృద్ధి చెందిన దేశం
2) భారతదేశం
3) పెట్టుబడిదారి కూటమికి నాయకత్వం వహించిన దేశం
4) భారతదేశం ఈ దేశంతో పంచశీల ఒప్పందం చేసుకుంది.

బ్లూ ప్రింట్

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | లక్ష్యాత్మక ప్రశ్నలు | అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు | స్వల్ప సమాధాన ప్రశ్నలు | వ్యాసరూప ప్రశ్నలు | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విషయ అవగాహన | 5+3=8 | 2+2=4 | 1+1=2 | 1+1=2 | 16 | 40 |
| 2. | పాఠ్యాంశాన్ని చదివి, అర్థంచేసుకుని వ్యాఖ్యానించుట | – | 0+1=1 | – | 1+0=1 | 2 | 10 |
| 3. | సమాచార నైపుణ్యం | 1+2=3 | – | 0+1=1 | 0+1=1 | 5 | 15 |
| 4. | సమకాలీన అంశాలపై అవగాహన- ప్రతిస్పందన | – | 1+0=1 | 1+1=2 | – | 3 | 10 |
| 5. | పట నైపుణ్యం | 1+0=1 | 1+0=1 | 1+0=1 | 1/1=1 | 4 | 15 |
| 6. | ప్రశంస- సున్నితత్వం | – | 1+0=1 | 1+1=2 | – | 3 | 10 |
| | | 12 | 8 | 8 | 5 | 33 | 100 |
| | | 12×1=12 | 8×2=16 | 8×4=32 | 8×5=40 | | |

## మాదిరి ప్రశ్నాపత్రం : 5   సమాధానములు



సెక్షన్ : I

1. శివాలిక్
2. UNDP (ఐక్యరాజ్య సమితి అభివృద్ధి సంస్థ)
3. ప్రైవేటు డాక్టరు.
4. మే, మార్చి, ఫిబ్రవరి, డిసెంబరు.
5. కోల్‌కతా
6. 75% మంది అవసరమైన దానికన్నా తక్కువ కేలరీలు తీసుకుంటున్నారు.
7. గోదావరి నది.
8. మహమ్మద్ ఇక్బాల్
9. ఆధునిక చైనా నిర్మాత- చియాంగ్ కై షెక్ (తప్పుగా ఉన్న జత)
10. మొరార్జీ దేశాయ్ (కాంగ్రెసేతర ప్రధాని).
11. డా॥ బి.ఆర్. అంబేద్కర్.
12. జె.కె.ఎన్.సి, టి.డి.పి, టి.ఎం.సి, సి.పి.ఐ, ఎ.జి.పి, ఎం.జి.పి, స్వరాజ్ పార్టీ.

సెక్షను : II

13. సట్లెజ్, జీలం, చీనాబ్, రావి, బియాస్.
14. ఒక ప్రదేశంలో మన నివాసస్థలాన్ని, "నివాస ప్రాంతం' అంటారు.
15. అవును, రసాయనిక ఎరువులు, పురుగుమందులు అధికంగా వాడడం వల్ల భూసారం తగ్గుతుంది.
16. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్.
17. 1) ఇద్దరు ముద్దు, ముగ్గురు వద్దు
 2) అధిక జనాభా - ఆహార కొరత
 3) పరిమిత సంతానం - అభివృద్ధికి సోపానం
 4) జనాభాను నియంత్రించు - పర్యావరణాన్ని పరిరక్షించు. (ఏవైనా రెండు నినాదాలు)
18. 1) దురహంకారపూరితమైన జాతీయతావాదం
 2) రహస్య కూటములు.
 3) సైనికవాదం
 4) సామ్రాజ్యవాదం
19. రికార్డులు, దస్తావేజులు, లాగ్ పుస్తకాలు, లేదా ఎలక్ట్రానిక్ రూపంలో ఉండే దత్తాంశాలను సమాచారం అంటారు.
20. a) తెభాగ ఉద్యమం   b) పేద రైతులు.

సెక్షను : III

21. 1) హిమాలయాలు జీవనదులకు కేంద్రాలు.
 2) సారవంతమైన ఉత్తర మైదానాలు గంగా-సింధు [illegible] నదుల వల్ల ఏర్పడ్డాయి. ఈ నదులు హిమాలయాల నుండి పుడుతున్నాయి.
 3) ఉత్తర మైదానాలకు కావలసినంత సాగునీటిని జీవనదులు అందిస్తున్నాయి.
 4) బహుళార్థ సాధక పథకాలకు ఈ ప్రాంతం అనుకూలమైనది.
 5) భారతదేశ ఋతుపవన వ్యవస్థకు, వేసవికాలపు వర్షాలకు హిమాలయాలే కారణం
 6) హిమాలయాలలోని లోయలు పండ్ల తోటల వ్యవసాయానికి అనుకూలం.
22. 1) శీతోష్ణ స్థితిలో వేగంగా మార్పు రావడానికి కారణాలు అడవుల నిర్మూలన, పారిశ్రామికీకరణ

2) శీతోష్ణస్థితిలో మార్పులు భూగోళం వేడెక్కడానికి కారణమవుతుంది.

3) ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వాతావరణంలో హరిత గృహవాయువులు పెరిగి భూగోళం వేడెక్కుతుంది. (8)

గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు:

1) పారిశ్రామికీకరణను నియంత్రించాలి.
2) ప్రజా రవాణాను ప్రోత్సహించాలి.
3) రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్ల వాడకాన్ని తగ్గించుకోవాలి.
4) ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధించాలి.

23 a) కేరళ (జూన్ 1 నాటికి చేరతాయి)
b) ఆంధ్రప్రదేశ్‌లో ఋతుపవనాలు జూన్ 5 నాటికి చేరతాయి ప్రవేశిస్తాయి.
c) గ్రాఫ్ నైరుతి ఋతుపవనాల ఆరంభాన్ని తెలుపుతున్నది.
d) జూన్ - సెప్టెంబరు

24 1) వ్యవస్థీకృత రంగంలో కార్మికులు శాశ్వత ఉద్యోగులు.
2) వీరికి ఖచ్చితమైన, నిర్ణీత పని గంటలు ఉంటాయి.
3) ఉద్యోగ భద్రత ఉంటుంది.
4) భవిష్య నిధి, పెన్షను సదుపాయాలు ఉంటాయి.
5) వేతనంతో కూడిన సెలవులు ఉంటాయి.

25 1) ప్రపంచమంతటా శాంతిని నెలకొల్పడం
2) దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం
3) ప్రజల ప్రాథమిక హక్కులను, మానవ హక్కులను గురించి ప్రచారం చేయడం
4) అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం

26

| జాతీయ పార్టీలు | ప్రాంతీయ పార్టీలు |
|---|---|
| భారతీయ జనతా పార్టీ, సి.పి.ఐ, సి.పి.ఎం, భారత జాతీయ కాంగ్రెసు. | TDP (తెలుగుదేశం పార్టీ), వై.ఎస్.ఆర్.సి.పి, ఎస్.ఎ.డి, ఎ.జి.పి, డి.ఎం.కె. |

27 1) మహిళలు భార్యలుగా, అమ్మలుగా, అక్కలుగా పరిమితం కావడాన్ని నేను అంగీకరించను.
2) పిల్లలను సాకడం మహిళల బాధ్యత అనేది పురుషుల సృష్టి.
3) పిల్లలను చూసుకోవలసిన బాధ్యత స్త్రీ, పురుషులిద్దరిది.
4) పిల్లలను పెంచడం బాధకాదు.

28 1) యుద్ధం విధ్వంసం, శాంతి నిర్మాణం
2) యుద్ధం ఖరీదైనది - శాంతి అమూల్యమైనది.
3) శాంతి ఒక దేవదూత, యుద్ధం ఒక దెయ్యం
4) యుద్ధాలను తొలగించు, శాంతిని రూపొందించు.

## సెక్షను: IV

29 ఎ 1) భారీ పరిశ్రమలు ఏర్పడకముందు ఇల్లు - పనిప్రదేశం ఒకటే.
2) పని ప్రదేశాలలో స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు సర్వసాధారణం.
3) కొన్ని సంస్థలలో లింగవివక్ష సాధారణం.
4) మహిళలు ఉద్యోగం కోసం వచ్చినపు లింగవివక్షకు గురవుతుంది.
5) క్రమంగా పని ప్రదేశాలలో వివక్ష తగ్గుతూ వస్తుంది.
6) వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉన్నవి.

7) ఇంటి బయట పనిచేసే స్త్రీలు గౌరవింపబడతారు అనడంలో సందేహం లేదు.
8) విద్యా, ఉద్యోగాలలో సమాన అవకాశాల వలన లింగవివక్ష తగ్గుతుంది.

29 బి) 1) ప్రపంచీకరణ భారతదేశంలో వ్యాపార విధానాన్ని మార్చింది.
2) చాలామందికి ప్రపంచీకరణ ఫలాలు అందలేదు.
3) సంపన్నులు అత్యంత సంపన్నులు కాగా, పేదలు మరింత పేదలు అయ్యారు.
4) ప్రపంచీకరణ నుండి నైపుణ్యం కలిగినవారు మాత్రమే లబ్ధి పొందారు.
5) పారిశ్రామిక, సేవారంగాలు లాభపడ్డాయి. వ్యవసాయరంగం లాభపడలేదు.
6) అనేకమంది ఉపాధిని కోల్పోయారు.
7) చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి.
8) వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం వచ్చింది.
9) అయితే ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు.

30 ఎ) 1) కుటుంబాలు వలస వెళ్ళినప్పుడు పిల్లలు కూడా వారితో వెళ్ళవలసి ఉంటుంది.
2) తల్లిదండ్రులు వలస వెళ్ళిన ప్రాంతాలలో [illegible] పిల్లలు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించలేరు.
3) తమ స్వగ్రామానికి తిరిగి వచ్చాక పాఠశాలలో చేరడానికి తిరస్కరింపబడతారు.
4) వలస కుటుంబంలో పెద్ద పిల్లలకు తమ చెల్లెలు లేదా తమ్ముళ్ళను చూసుకునే బాధ్యత అప్పగిస్తారు.
5) పేదరికం కూడా వారికి శాపంగా మారింది.
6) యువతులు వాళ్ళ తోబుట్టువులను చూసుకోవడానికి అవసరం
7) పిల్లలు పాఠశాలలకు పోకుండా ఉండడంలో సామాజిక నేపథ్యం కూడా ఒక కారణం.
8) ఈ కారణాల చేత వలస కుటుంబాల పిల్లలు మధ్యలోనే బడిమానేస్తున్నారు.

30 బి) 1) వ్యవసాయ ఉత్పత్తికి నీరు ప్రధాన వనరు
2) రోజు రోజుకు నీటి వినియోగం పెరుగుతోంది.
3) వ్యవసాయం నీటి వనరులపై ఆధారపడి ఉంటుంది.
4) వ్యవసాయదారులు బోరుబావుల తవ్వకం కోసం పెద్ద మొత్తాన్ని ఖర్చు పెడుతున్నారు.
5) ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల నిర్మాణానికి ఎక్కువ ఖర్చు పెడుతున్నారు.
6) నీరు వ్యవసాయానికి మాత్రమే కాదు పరిశ్రమలకు కూడా వినియోగిస్తున్నారు.
7) భూగర్భ జలాలు బయటికి తీయడానికి పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది.


31 ఎ. 1) జాతీయతావాదం ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థ
2) జాతీయతావాదం ఒక సానుకూల ప్రేరణ.
3) ఆధునిక రాజ్య స్థాపనకు ఇది పునాది.
4) అయితే క్రమంగా ఇది దురహంకార జాతీయతావాదంగా మారింది.
5) దురహంకారపూరిత జాతీయతావాదం తమను తాము గౌరవించుకోవడం, ఇతరుల పట్ల ద్వేషాన్ని పెంచుతుంది.

7) నాజీలు యూరోపియన్లకు వ్యతిరేకంగా తమజాతి ప్రజలను సమీకరించారు.
8) ఈ దురహంకారపూరిత విధానాలు యుద్ధాలకు దారితీశాయి. (10)
9) జాతీయ రాజ్యాలు, జాతీయ భావం యుద్ధ కాంక్షను ప్రేరేపిస్తాయి.

31 బి
1) ప్రపంచ యుద్ధాలు సమాజంపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించాయి.
2) మొదటి ప్రపంచ యుద్ధంలో సుమారు 10 మిలియన్ల మంది చంపబడ్డారు.
3) రెండవ ప్రపంచ యుద్ధంలో 20-25 మిలియన్ల మంది మరణించారు.
4) రెండు ప్రపంచ యుద్ధాలు అప్రజాస్వామిక ప్రభుత్వాలను తెచ్చాయి.
5) ఒట్టోమాన్ సామ్రాజ్యం టర్కీ ప్రజాస్వామ్య రాజ్యంగా మారింది.
6) మొదటి ప్రపంచ యుద్ధానంతరం నానాజాతి సమితి, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐక్యరాజ్య సమితి ఏర్పడ్డాయి.
7) 100 కు పైగా దేశాలు స్వతంత్ర దేశాలుగా అవతరించాయి.
8) హిరోషిమా నాగసాకి వంటి నగరాలు ధ్వంసమయ్యాయి.

32 ఎ
a) తొలి కాంగ్రెసేతర ప్రధాని మొరార్జీ దేశాయ్.
b) తెలుగుదేశం పార్టీ స్థాపకులు- NT రామారావు
c) రాజీవ్ గాంధీ 1991లో LTTE తీవ్రవాదులచే హత్యచేయబడ్డాడు
d) 1992 లో బాబ్రీ మసీదు ధ్వంసం చేయబడింది.

32 బి
a) గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇటలీ, ఆస్ట్రియా-హంగరీ, జర్మనీ
b) సైనిక ఖర్చు 3 రెట్లు లేదా 300% పెరిగింది.
c) త్రిరాజ్య సంధిలోని దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా.
d) 1914లో 397 మిలియన్ పౌండ్ల ధనం ఖర్చు చేశారు.


300 km
200 mi
(B1) థార్
ఢిల్లీ (A3)
ఎవరెస్టు శిఖరం (A1)
(A4) నర్మదా
చోటానాగపూర్ పీఠభూమి (B3)
తూర్పు కనుమలు (B2)
దక్కన్ పీఠభూమి (B4)
కన్యాకుమారి (A2)


(A3) పోలాండ్
జర్మనీ (A4)
బ్రిటన్ A1
అమెరికా
ఇటలీ (B1)
చైనా (B4)
జపాన్ (A2)
భారత దేశం (B2)